క్లుప్తంగా

నేడు రామాపురంలో 'జగనన్నకు చెబుదాం'

రామాపురం : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ ఆధ్వర్యంలో నేడు శుక్రవారం ఉదయం 10గంటలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి హైదర్‌వలి పేర్కొన్నారు. కార్యక్రమంపై గురువారం మండల స్థాయి సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సచివాలయం కార్యదర్శులు హాజరుకావాలన్నారు. కార్యక్రమంపై ఆయా గ్రామాల ప్రజలకు తెలియజేయాలని సూచించారు. సమావేశంలో సర్పంచ్ నాగభూషన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, ప్రత్యేకాధికారి సుస్మిత, తహసీల్దార్ అరవిందకిషోర్, ఎస్ఐ కొండారెడ్డి, పంచాయతీ కార్యదర్శి విమలాకుమారి, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో మాంసం దుకాణాలు తొలగించాలి

ఒంటిమిట్ట : ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం ఉన్న ఆధ్యాత్మిక ప్రదేశంలో చికెన్, మటన్ వంటి మాంసం దుకాణాలు తొలగించి క్షేత్ర పవిత్రతను కాపాడాలని హిందూ చైతన్య సమితి సభ్యులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని కడప – చెన్నై జాతీయ రహదారిపై మాంసం దుకాణాలను తిలగించాలని ఇది వరకు సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేసిన స్పందన లేకపోవడంతో గురువారం అదే జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం పోలీసులు కలుగ చేసుకుని, వారికి నచ్చజెప్పి నిరసనను ఆపివేయించారు.

భగవన్నామ స్మరణతో ఆధ్యాత్మికత


మాట్లాడుతున్న పీఠాధిపతి విజయ శంకరస్వామి

ఒంటిమిట్ట : భగవన్నామ స్మరణతో ఆధ్యాత్మికత పెంపొందుతుందని తిరుపతి అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి విజయ శంకరస్వామి అన్నారు. గురువారం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయం ఎదురుగా ఉన్న భక్త సంజీవరాయస్వామి ఆలయం వద్ద తిరుపతి అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి విజయ శంకరస్వామి ఆధ్వర్యంలో శ్రీరామనామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ శంకరస్వామి మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట కోదండ రామాలయం వద్ద గురువారమే కాకుండా నేడు(శుక్రవారం) ఉదయం 8 గంటల వరకు ఈ అఖండ సంకీర్తనలు, కళాబృందాలచే చెక్కభజనలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సత్యానంద స్వామి, ఎద్దుల విజయసాగర్, ఇతర స్వాములు, భజన బృందాలు, భక్తులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు


కేకును కట్ చేస్తున్న కొండూరు అజయ్‌రెడ్డి

పెనగలూరు : రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండలంలోని ప్రతి గ్రామం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కేక్‌లతో అజయ్ రెడ్డి స్వగృహానికి చేరుకొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సిద్దవరం, నల్లపరెడ్డిపల్లి, నారాయణ నెల్లూరు, చక్రంపేట, పెనగలూరు, వెలగచర్ల, కట్టావారిపల్లి, ముద్రపల్లి తదితర గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు భారీ సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిద్దవరం శ్రీనివాసులు రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కేతా చక్రపాణి, హరీష్ నాయుడు, వెంకట రెడ్డి, సానారెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలందించండి



సబ్‌స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న విద్యుత్ శాఖ అధికారి రమణ

రాయచోటి టౌన్/సంబేపల్లె/చిన్నమండెం : విద్యుత్ ప్రమాదాలను అరికట్టి వినియోగదారులకు మెరుగైన సేవలను అందించాలని కడప జిల్లా విద్యుత్ శాఖ అధికారి రమణ డివిజన్ స్థాయి విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. గురువారం ఆయన రాయచోటి డివిజన్ స్థాయిలోని సంబేపల్లె, చిన్నమండెం మండలాల పరిధిలోని సబ్ స్టేషన్లతోపాటు రాయచోటి సబ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు జాగ్రత్తలు చేపట్టాలని చెప్పారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ మరమ్మతులకు నోచుకోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. విద్యుత్ బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.


ఒంటిమిట్ట: మోహినీ అలంకరణలో కన్యకాంబ


రాజంపేట టౌన్: మోహినీదేవి అలంకారంలో వాసవిమాత


రాయచోటి టౌన్: శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా భద్రకాళి


రాయచోటి టౌన్: శ్రీ భవానీ రూపంలో కన్యకాపరమేశ్వరి

అపురూపం.. ఆదిశక్తి ప్రతిరూపం


ఓబులవారిపల్లె: కృష్ణమూర్తి అలంకారంలో కన్యకా పరమేశ్వరి

సాక్షి, నెట్‌వర్క్: శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో ఐదో రోజైన గురువారం అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శనం కోసం వస్తున్న భక్తులతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. జగన్మాత నామస్మరణలతో ఆలయాల వద్ద ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పలుచోట్ల హోమాలు నిర్వహించగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి దర్శించుకున్న వారికి తీర్థ, అన్న ప్రసాదాలను ఆలయ నిర్వాహకులు అందజేశారు. కాగా రైల్వేకోడూరులోని అమ్మవారిశాలలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం కన్యకా పరమేశ్వరి ఆలయ నూతనంగా నిర్మించనుండడంతో ఆలయానికి అవసరమైన ఇసుక, గ్రానైట్‌ను అందిస్తానని ఎంపీ ఆలయ కమిటీ సభ్యులకు హామీనిచ్చారు.


చిట్వేలి: మోహినీ అలంకారంలో శ్రీ కన్యకా పరమేశ్వరి


రాజంపేట టౌన్: విశాలాక్షీదేవి అలంకారంలో వీరచాడేశ్వరి


సంబేపల్లె: మహా చండీ దేవిగా దర్శనమిస్తున్న దేవరరాయి నల్లగంగమ్మ


సిద్దవటం: ధనలక్ష్మీ దేవి అలంకరణలో గంగాభవానీ


రాజంపేట: మోహినీ అలంకారంలో వాసవీమాత


రాజంపేట టౌన్: లలితా త్రిపుర సుందరి అలంకారంలో మారెమ్మ


రామాపురం: మోహినీ దేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి


రైల్వేకోడూరు: అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

బీసీల సంక్షేమానికి చిదానందగౌడ్ ఎనలేని కృషి

రాజంపేట : బీసీల సంక్షేమానికి ఈడిగ కార్పొరేషన్ స్టేట్ డైరక్టర్ దాసరి చిదానందగౌడ్ ఎనలేని కృషి చేశారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసిన శంకర్‌రావు అన్నారు. గురువారం ఈడిగపాళెంలోని దాసరి స్వగృహంలో చిదానందగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాసరి నిస్వార్థ సేవాతత్పరుడు అన్నారు. ఆయన తన స్వంత నిధులతో ఎందరో బీసీలకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నానని చెప్పారు. వారి కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు క్రాంతికుమార్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర


చిదానందగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శంకర్‌రావు

నాయకులు పుట్టపోగుల ఆదినారాయణ, హరిప్రసాద్, నాగరాజు, సీనియర్ జర్నలిస్టు మలిశెట్టి సుబ్బరాయుడు, న్యాయవాదులు దాసరి కళాధర్‌బాబు, దాసరి శివరాంగౌడ్, ఉపాధ్యాయుడు పాటూరి ఆదినారాయణ, మిట్టా రామోజీరావుశెట్టి, మైనార్టీ నాయకుడు షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాల్సిందే

రాయచోటి అర్బన్ : జీపీఎస్, సీపీఎస్ విధానాలను ఎట్టిపరిస్థితులలో అంగీకరించమని, పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాల్సిందేనని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్‌లు డిమాండ్ చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట యూటీఎఫ్ నేతలు నిరసన దీక్షలను చేపట్టారు. వారు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తే ఆర్థిక సంక్షోభం వస్తుందని చెబుతున్న నేతలు వెంటనే రాష్ట్ర ఆర్థికపరిస్థితిపై శ్వేతపత్రాన్ని విడుదల చేయాలన్నారు. 2024 ఎన్నికల్లో ఓపీఎస్‌ను అమలు చేస్తామని చెప్పే పార్టీలకు మాత్రమే తమ మద్దతు


కలెక్టరేట్ ఎదుట దీక్షలు చేస్తున్న యూటీఎఫ్ నేతలు

ఉంటుందన్నారు. దీక్షలు చేపట్టిన వారిలో హరిప్రసాద్, జాబీర్, చంద్రశేఖర్, సి.వి.రమణమూర్తి, రమణయ్య, దావూద్, ఫయాజ్, ఇమ్రాన్‌లు ఉన్నారు.

కృష్ణా నదీ జలాలే రాష్ట్ర భవిష్యత్తు

రాయచోటి అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కృష్ణా నదీ జలాలేనని, సీమ ప్రాజెక్టులపై సీపీఐ చేపడుతున్న ఆందోళనా కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నడుమ కృష్ణజలాల నీటి వివాదం సృష్టించి త్వరలో జరుగనున్న తెలంగాణ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పావులు కదుపుతోందన్నారు. కేంద్రం కుట్రలను తిప్పికొట్టేందుకు రాష్ట్ర


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నరసింహులు

ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండెం సుధీర్‌కుమార్, రంగారెడ్డిలు పాల్గొన్నారు.

లబ్ధి చేకూర్చాం.. గ్రామాలను అభివృద్ధి పరిచాం

- మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం
- ఎంపీ మిథున్ రెడ్డి, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

పుల్లంపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ప్రవేశపెట్టారని రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతయ్యగారి పల్లిలో సీనియర్ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో, అలాగే తిప్పాయిపల్లిలో జెడ్పీటీసీ దార్ల గీతాదేవి, రామనాథంల ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ మిథున్ రెడ్డి, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, నియోజకవర్గ సీనియర్ నాయకుడు కొల్లం గంగిరెడ్డి, ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలు ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులకు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షనేత చంద్రబాబు


ప్రజా సంక్షేమాన్ని వివరిస్తున్న ఎంపీ మిథున్ రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం చేపట్టారన్నారు. ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ చంద్రబాబు నెరవేర్చలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టి తొంభై ఐదు శాతం హామీలు నెరవేర్చారన్నారు. ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు నుంచి ఐదు లక్షల రూపాయలు వరకు లబ్ధి చేకూరిందన్నారు. జగనన్న అమ్మఒడి, రైతు భరోసా, డ్వాక్రా రుణాలు, చేదోడు, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ పెన్షన్లు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను అభివృద్ధి పరిచారన్నారు. మరలా ప్రజలందరూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించి 2024లో ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

సీనియర్ నాయకుడు కొల్లం గంగిరెడ్డి మాట్లాడుతూ మండలానికి ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కృషితో ప్రతి గ్రామానికి తారురోడ్డు, సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందన్నారు. గతంలో రోడ్లు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం ప్రతి మారుమూల గ్రామంలో మెటల్ రోడ్డు లేకుండా సిమెంట్ రోడ్లు వేశామన్నారు. ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మండలాభివృద్ధికి ఎంతో సహకరిచారన్నారు. ఆయన తనయుడు వైఎస్ జగన్ సీఎం అయ్యాక గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ముస్తాక్, వైఎస్సార్‌సీపీ నాయకులు కుమార్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, డాక్టర్ ముద్దా రామసుబ్బారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ హరినాథరెడ్డి, ఎం.వెంకటరెడ్డి, గంగాధర్, మల్లి, శ్రీను, రాజారెడ్డి, చెన్నకేశవరెడ్డి, కేశవరెడ్డి, గుంటిమడుగు సుధాకర్ రాజు, తల్లెం భరత్‌కుమార్ రెడ్డి, ఓజీ శ్రీనివాసులు రెడ్డి, చుక్కా రెడ్డి, తహసీల్దార్ నరసింహకుమార్, ఎంపీడీఓ రఘురాం, విద్యుత్‌శాఖ ఏఈ చంద్రశేఖర్, ఈఓపీఆర్‌డీ ప్రకాశం, డాక్టర్ సానే శేఖర్, డాక్టర్ మనోజ్ చంద్ర పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం

నందలూరు (రాజంపేట) : పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్రచెరువుపల్లిలో ఎంపీడీఓ సౌభాగ్యమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవారికి ఆరోగ్యాన్ని అందించాలని, మంచి సంకల్పంతో మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని, అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్, వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎంపీపీ పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి సృజన, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, వలంటీర్లు, సచివాలయం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే సీఎం జగన్ ధ్యేయం

వీరబల్లె (రాయచోటి టౌన్) : ప్రజలె ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని


వీరబల్లి మండలం సానిపాయి గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని సానిపాయిలో ఆ గ్రామ సర్పంచ్ నేతి ఆంజనేయులు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించేందుకు సీఎం జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వీరబల్లె ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ శివరాం, వైఎస్సార్‌సీపీ నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి, సీతారామరాజు, మండల స్పెషల్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, మోడం నాగభూషణం, ఎంపీడీఓ మల్లీశ్వరి, రూరల్ సీఐ తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష

సిద్దవటం : రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు రక్షలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మండల ప్రత్యేకాధికారి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సిద్దవటం మండలంలోని మాధవరం–2 గ్రామ సచివాలయంలో సర్పంచ్ జానకిరామయ్య అధ్యక్షతన గురువారం సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్య సురక్ష క్యాంపులో వైద్యులు 239 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ స్టాల్ పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎంపీడీఓ జవహర్‌బాబు, తహసీల్దారు లక్ష్మీదేవి, ఎంఈఓ శంకరయ్య, ఏపీఎం వెంకటేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీవిద్య, సర్పంచ్ జానకిరామయ్య, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి సమావేశం

గాలివీడు : నేడు మండల కేంద్రంలోని ఎస్‌కే కల్యాణ మండపంలో రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉదయం 10:30గంటలకు ఐపీఏపీ సభ్యులతో మండల స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ జల్లా పద్మావతి, వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి, జెడ్పీటీసీ ఖాదర్ మొహిద్దీన్‌లు తెలిపారు. సమావేశానికి వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు హాజరుకావాలని కోరారు.

నేడు అనంతసముద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష

పుల్లంపేట : మండల పరిధిలోని అనంతసముద్రం గ్రామంలో నేడు శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రఘురాం తెలిపారు. ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

రైతు భరోసా కేంద్రాల ఆకస్మిక తనిఖీ

సిద్దవటం : మండలంలోని బొగ్గిడివారిపల్లె, మాధవరం–2 గ్రామ సచివాలయాలను గురువారం బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎరువుల నిలువలను, పలురకాల రిజిస్టేషన్‌లు తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో 112 బస్తాల యూరియా ఉందన్నారు. రైతులకు 40 కిలోల యూరియా బస్తా రూ. 226.50 పైసలకు అమ్మాలని సిబ్బందికి సూచించారు. ఈ–క్రాప్ బుకింగ్‌పై ఆరా తీశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో నేకనాపురానికి చెందిన రైతు సునంద గారి పసుపు పంట పంట కోత ప్రయోగానికి ఎంపికై ందన్నారు. ప్లాట్‌ను ఎంపిక చేసి సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేసినట్టు చెప్పారు. పసుపు పంటలో ఆకుమచ్చ తెగులు, పొటాష్ లోపాన్ని గుర్తించి పొటాష్‌నే ఎకరాకు 30–40 కిలోలు వాడాలని తెలియజేశారు. కుమచ్చ


పసుపు పంటను పరిశీలిస్తున్న బద్వేల్ ఏడీఏ నాగరాజు

/బ్లాచ్ నివారణకు ప్రొఫినోకొనజోల్ అనే తెగులు మందును లీటరు నీటికి 1 మిల్లీలీటరు, సాండోవిట్ 0.5 మిల్లీ లీటర్లకు చొప్పున పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా సహాయకులు ప్రేమ్ సందీప్, సందీప్‌సింహ యాదవ్, మౌనికా రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సంక్షేమంతో ప్రతి గడపలోనూ ఆనందం

రాయచోటి అర్బన్ : జనం మెచ్చేలా సీఎం జగనన్న పాలనను సాగిస్తున్నారని, సంక్షేమాభివృద్ధిలో సరికొత్త అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఎస్ఎన్ కాలనీ – 2 సచివాలయం పరిధిలో మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్ బాషా, వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి, వీరభద్రస్వామి ఆలయ చైర్‌పర్సన్ పి.వి జయమ్మలతో కలసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఏజీ గార్డెన్, సిబకతుల్లా కాలనీ, సుద్దలవాండ్లపల్లె రోడ్డు, కృష్ణాపురంలలో ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. సమస్యలపై ఆరా తీస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలంటూ అధికారులను ఆదేశిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో జగనన్న ఇచ్చిన హామీలను 99శాతానికి పైగా అమలు చేయడంతో ప్రతి ఇంటా సంక్షేమ బావుటా ఎగురుతోందన్నారు.

జిల్లా ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు

రాయచోటి జిల్లా కేంద్రం కావడంతో పట్టణం అభివృద్ధి చెందడంతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయని శ్రీకాంత్‌రెడ్డి ఎదుట యువత హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తున్నాయంటూ ప్రజలు, యువత శ్రీకాంత్‌రెడ్డి ఎదుట ఆనందం వ్యక్తం చేశారు. జగనన్న పాలన


ప్రజా సమస్యలు వింటున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

బేషుగ్గా ఉందని, తాము వంద మార్కులు వేస్తున్నట్లు ఆయా ప్రాంతాల ప్రజలు శ్రీకాంత్‌రెడ్డికి తెలియజేశారు.

గడప గడపలోనూ హర్షాతిరేకలు

జగనన్న పాలన, సంక్షేమ పథకాల అమలుతో గడప గడపలోనూ ఆనందం తొంగిచూస్తోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ప్రతి ఇంటికి రెండు నుంచి మూడు పథకాల ఫలాలు అందుతున్నాయంటూ లబ్ధిదారులు సంతోషంగా చెబుతున్నారన్నారు. ప్రతినెలా 1వతేదీ సూర్యోదయానికి ముందే పెన్షన్ సొమ్ము తీసుకుంటున్నట్లు అవ్వాతాతలు ఆనందంగా చెబుతున్నారన్నారు. సీఎం జగనన్న చల్లగా ఉండాలంటూ దీవిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కమిషనర్ గంగాప్రసాద్, ఆర్ఐ మల్లికార్జున, నేతలు ఫయాజ్ అహమ్మద్, సుగవాసి శ్యామ్‌కుమార్, జానం రవీంద్ర, గౌస్‌ఖాన్, సంజీవ, గువ్వల బుజ్జిబాబు, జావీద్ తదితరులు పాల్గొన్నారు.